



# కోటి నక్షత్ర కాంతులు

### మిట్టమధ్యాహ్నం!

ఎండ చిటచిట లాడుతూ ఉంది. రాళ్ళు పగిలేటంత ఎండ.

రోడ్లమీద జనాలు పలచబడ్డారు. దాదాపు నిర్మానుష్యంగా ఉంది.

ఎండకి జడిసి రిక్షాలు చెట్లనీడల్ని ఆశ్రయించాయి. వాటిని లాగేవాళ్ళు ఆ రిక్షాల్లో కాళ్ళు బారచాపుకుని పడుకుని కునుకు తీస్తున్నారు. అది నాలుగురోడ్ల కూడలి. ఆ నాలుగు రోడ్ల కూడలిలో ఒక మూలను ఉన్న ఇల్లు ప్లీడరు పున్నారావుది. ఆ వేళ ఆదివారం. కోర్టు శెలవు. భోజనం చేసి ఆపసోపాలు పడుతూ వచ్చి కుర్చీలో కూర్చుని పేపరు చేత పట్టుకొని వీధిలోకి చూస్తూ కూర్చున్నాడు పున్నా

రుబ్బటమే గాక ఎంగిలి గ్లాసులు, ప్లేట్లు కడగటం, ఇడ్లీ వాయలు దించటం మొదలయిన పనులుకూడా అప్పచెప్పి, రెండు కొత్త కోకలు కొనిఇచ్చాడుకూడా. వాస్తవానికి సీత వచ్చాక హోటలు వ్యాపారం బాగా పెరిగింది. ఎప్పుడూ ఖాళీగా ఉండే హోటలు కాస్తా జనం రాకపోకలతో సందడిగా అయింది.

పుల్లయ్య ఖాళీగా ఉన్నప్పుడు, పెద్దగా బేరాలు లేనప్పుడు వచ్చి హోటల్లో కూర్చుంటున్నాడు. ఉన్నితో వ్యాపారం గురించిన మంచి చెడ్డలు చర్చిస్తున్నాడు.

పుల్లయ్య కళ్ళన్నీ ఆ అమ్మాయి మీదే పెట్టుకొని ఉండటం ఉన్ని గమనించక పోలేదు.

అయినా, చేసేదేముంది? పుల్లయ్య బాగా ఉన్నవాడు. తనకి సరుకులు అప్పిస్తున్నాడు. బాకీ వాయిదాల మీద తీర్చటానికి ఒప్పుకున్నాడు. అటువంటి వాడితో కావాలని విరోధం ఎట్లా తెచ్చి పెట్టుకొనేటట్టు?

కడుపయితే బాగా పెరిగింది గాని, పుల్లయ్య ఇంకా కుర్రవాడే.

ముసలాడు ఉన్నంత కాలం చండ శాసనం చలాయించాడు.

ఆయన పోయాక పుల్లయ్య స్వతంత్రుడయాడు.

అయితే, అప్పటికే సంసారం సాగి పిల్లలు పుట్టుకు వచ్చారు. పుల్లయ్య భార్య రోగిష్టిది. పైగా, అనుమానం మనిషి. దీనికి తోడు ఆమె నోరు పెద్దది. ఆ నోటికి జడిసి పుల్లయ్య మింగలేకా, కక్కలేకా కోరికల్ని గొంతులోనే నిలిపి ఉంచుకున్నాడు.

అటువంటి పుల్లయ్య సీతని చూసినప్పటినుంచి గంగవెర్రులెత్తి పోతున్నాడు.

యౌవనంలో ఉంది.

కనుముక్కు తీరు ఉన్న పిల్ల.

పాపం, దిక్కు మొక్కు లేనిది.

గతి లేక కాయకష్టం చేసుకుంటున్నది.

తనది మాత్రం జాలిగుండె కాదూ?

నోరు తెరిచి అడగక పోయినా, సాయం చెయ్యటానికి తను సిద్ధంగా లేడూ?

ఒకనాడు ప్రొద్దు పోయి హోటల్లో జనం పలచబడి ఆకసాన నల్లమబ్బులు కమ్ముకొని వస్తున్న సమయాన కాష్ దగ్గర కూర్చుని ఉన్ని కునికిపాట్లు పడుతున్నప్పుడు ఇద్దరు పని కుర్రవాళ్ళనీ డబ్బు లిచ్చి సినిమాకి పంపించి వెనక వరండాలో ఒంటరిగా పిండి రుబ్బుతూన్న సీతని పిల్లిలాగ సమీపించాడు పుల్లయ్య.

సిల్కుచొక్కా కాలరు సర్దుకొని, మెడలోని పులిగోరు సరిచేసుకొని విలాసంగా చూస్తూ దగ్గాడు.

ఒళ్ళంతా చెమటతో తడిసి ముద్దయి గబగబ రుబ్బుతూ ఉన్న సీత తలెత్తి చూసి ఆశ్చర్యపోయింది!

'నేనేలే. కంగారు పడకు' అంటూ నవ్వాడు పుల్లయ్య.

నవ్వి, 'అట్లా దా మాట' అంటూ చెయ్యి పుచ్చుకొన్నాడు.

సీత కంగారు పడింది.

"కంగారెందుకు, పిచ్చి మొహమా? నువ్వు ఊఁ అను. నిన్ను బంగారంతో ముంచేస్తాను. నవ్వే, రా' అంటూ చెయ్యి పట్టి లాగాడు.

ఆ చెయ్యిని విదిలించి కొట్టింది సీత.

పుల్లయ్యది భల్లూకపు పట్టు. భయంతో అరిచిన సీత మూర్ఛపోయింది.

అప్పుడే అక్కడికి చేరిన ఉన్నికి, మరి కొందరికి పుల్లయ్య చెప్పాడు.

తను ఉన్ని కోసమని వచ్చాడు. ఇటు రమ్మని పిలిచింది. వద్దామని వెళితే అమాంతం మీద పడింది. కాదు కూడదు అంటే అరిచి మూర్ఛపోయింది.

దీన్ని కామినీ పిశాచి పట్టుకుంది. ఇక లాభం లేదు. బయటికి పంపించు— అని గట్టిగా పట్టుపట్టాడు పుల్లయ్య.

మరి గత్యంతరం లేక పుల్లయ్య చెప్పినట్టు చేసి చేతులు దులుపుకున్నాడు ఉన్ని.

పున్నారావు నిట్టూర్చాడు.

సీత గురించి కాదు, వెన్న వంటి ఆమె యౌవనం తన కందకుండా పోయి ఒక రౌడీ పాలబడినందుకు.

రామారావు బాధగా మూలిగాడు.

అందమయిన సీత పెదాల్ని తను అందుకోలేక పోయినందుకే కాదు, ఆ అదృష్టం ఒక గళ్ళలుంగీ వాడికి లభించినందుకు.

పుల్లయ్య కసిగా పళ్ళు కొరికాడు.

ఒంపులు తిరిగిన అందం తన కందకుండా పోయి ఒక బజారు మనిషి దయాదాక్షిణ్యాలకి లొంగి పోతున్నందుకు.

ఉన్ని జాలిగా, బాధగా చూస్తూండి పోయాడు.

తనేం చెయ్యగల స్థితిలో లేడు. తనకి స్థానబలం లేదు. అంగబలం, అర్థబలంకూడా లేవు. తను నిస్సహాయుడు.

ఈ నలుగురూ సమాజం యొక్క నాలుగు అంగాలు. వీళ్ళు తమ కళ్ళెదుటే దౌర్జన్యమే జరుగుతూ ఉన్నా, కేవలం ప్రేక్షకులుగానే ఉండిపోవటానికి సమాజం యొక్క మనసుని ఆవహించిన పక్షవాత రోగమే కారణమని చెప్పాలి. కొంత స్వార్థం, కొంత కుత్సితం, కొంత నిర్లిప్తత, కొంత చైతన్య రాహిత్యం—ఇవే సామాజిక బాధ్యత అలా నిర్లక్ష్యం చేయబడటానికి కారణం అయి ఉండాలి.

అయితే, సమాజం ఎంతగా రోగగ్రస్తమయినా, ఎంత పనికిమాలినదిగా తయారయినా, అది ఇంకా బ్రతికే ఉంది.

దాని గుండెకాయ ఆడుతూనే ఉంది ఇంకా.

అందుకే — ఉమేష్ ఉరికాడు, వెంటనే.

పులి పిల్లలాగ వెంటబడ్డాడు.


చెంగు చెంగున గంతులు వేస్తూ గర్జించి, హుంకరించి మలుపు తిరిగి సందులోకి వెళ్ళాడు దూసుకొని.

అప్పుడు అక్కడ ఏం జరిగిందన్నది పున్నారావుకీ, రామారావుకీ, పుల్లయ్యకీ, ఉన్నికీ తెలియదు; తెలుసుకోరు.

అందుకు కారణం వాళ్ళు ఉన్న చోట్నించి కదలలేకపోవటమే. తమని ఆవహించిన జడగుణాల్ని వదుల్చుకోలేక పోవటమే. అయితే, మనిషన్న వాడ్ని

విహారం

చిత్రం — బి. ఎల్. మూర్తి (హనుకొండ)



చరిత్రకందని అమరవీరులు

# పీర్ అలీ

ఎ. పండరినాథ్

బ్రిటిష్ అధికారులు ఏం చేసినా భారతీయులు దాన్ని శిరసావహించాలి. అంతే! అది ఆ నాటి బ్రిటిష్ పాలకుల తీరు. దానికి వ్యతిరేకంగా నడిస్తే భారతీయులు నిర్దాక్షిణ్యంగా వారి కసాయి కృత్యాలకు బలై పోవలసిందే.

బ్రిటిష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగిన భారతవీరుల్ని తమ ఆయుధాలను 24 గంటలలోగా హస్తగతం చెయ్యమన్నారు. రాత్రి తొమ్మిది తరవాత వీథుల్లో ఎవరూ కనిపించగూడ దన్నారు.

ఇలా అడుగడుగునా తమను వంచిస్తూ ఉంటే ఏ భారతీయుడు సహిస్తాడు? దేశంలో ఏ మారుమూలలో ఉన్నవారైనా ఇలాంటి ఆంక్షల్ని సహిస్తారా?

1857 సమరకాలంలో పాట్నా నగరం అతి ప్రశాంతంగా ఉండనుకున్నారు అందరు. అంతెందుకు! దేశంలోని నలు మూలల్లో ఉన్న బ్రిటిష్ అధికారులు సురక్షిత ప్రాంతం కావాలనుకున్నప్పుడు పాట్నాయే కావాలని కోరుకునే వారు.

అలా ప్రశాంతంగా ఉంటుందనుకున్న పాట్నా నగరంలోనే పాట్నా ప్రజలు బ్రిటిష్ వారు విధించిన ఆంక్షల్ని లెక్క చెయ్యలేదు. సరిగా రాత్రి 9 గంటలకే బయటికి రాసాగారు. ఊరేగింపులు తీసి నగర వీథులన్నింటినీ కోలాహలం చేశారు.

ఇలా ఊరేగింపు తీస్తున్నప్పుడు ఒక ప్రముఖ వ్యాపారి తమకు అడ్డు వచ్చి వారించినప్పుడు ప్రజలు కోపోద్రిక్తులై అతని తలను నరికివేశారు.

ఈ సంఘటనకు మూలకారకుడు ఒక వాహాబీ వీరుడు. పేరు పీర్అలీ అని అధికారులు అతనికి ఉరిశిక్షను విధించారు.

పీర్ అలీ అలాంటివాడు కాడు. అతను బీహార్ విప్లవోద్యమానికి నాయకుడు. అతణ్ణి ఇంగ్లీషు వారే పొగిడారు. అతడు గంభీరమైన స్వభావం కలవాడు. అతడు ఎంత గంభీరుడో, అంత ప్రశాంత చిత్తుడుకూడాను. అంతేకాదు, ఇతరుల మనస్సును నొప్పించని ఆత్మ నిగ్రహం కలవాడు. అలాంటి ప్రశాంత చిత్తం కల వాడికి ఉరిశిక్ష విధించారు బ్రిటిష్‌వారు.

అతణ్ణి ఉరికంబ మెక్కించి, విప్లవంలో పాల్గొన్న ఇతర నాయకుల పేర్లు చెబితే విడిచి పెడతామన్నారు బ్రిటిష్‌వారు.

అప్పు డతను ఇలా సమాధానం చెప్పాడు: "ఒక్కొక్కప్పుడు జీవితంలో ప్రాణం దక్కించుకోవలసిన సమయం ఆసన్నమౌతుంది. అలాగే జీవితాన్ని తృణప్రాయంగా భావించవలసిన సమయం కూడా ఆసన్నమౌతుంది. నాకు అలాంటి పరీక్ష ఎదురైం దిప్పుడు." అదీ అతని సమాధానం!

బ్రిటిష్ అధికారులు ఇంక ఏం మాట్లాడలేదు. "ఊ... ఉరి తీయండి" అన్నారు.

పీర్అలీ మరణంతో అక్కడ నిప్పు రగిలింది.

బీహార్‌లో వాహాబీ తెగకు చెందిన ఒక ముస్లిం జాతి ఉండింది ఆ నాడు. నివురు గప్పిన నిప్పులాంటి దీ తెగ. పైకి ప్రశాంతంగా కనిపిస్తూనే, సమయం వచ్చి నప్పుడు భగ్గున ప్రజ్వరిల్లుతుంది.

అదే సమయంలో బ్రిటిష్ అధికారి నీల్ బెనారస్‌లో దుండగాలను జరపగా, పాట్నాలోని ప్రముఖులంతా కోపోద్రిక్తులయ్యారు. ఇక వాహాబీ సోదరుల ఆగ్రహానికి అంతు లేకపోయింది.

ఈ తెగ ఉద్రేకానికి తాళలేమని బ్రిటిష్ అధికారులకు తెలుసు. అయినా, వారిని ఎలాగో ఆదిలోనే అణచి వెయ్యాలని, పడలెత్తు గొట్టాలని బ్రిటిష్ వారు వృథా ప్రయత్నం చేశారు. నగరంలోని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాడని ఈ తెగకు చెందిన ఒక యువకుని ఉరి తీశారు. దీనితో నగరంలో పెద్ద ఆందోళన జరపడానికి అందరూ సిద్ధమయ్యారు.

బ్రిటిష్ అధికారులు నగరంలో బందోబస్తుకై ఎన్నో ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ తెగకు చెందిన ముగ్గురు నాయకుల్ని ఇంటికి పిలిపించి ఖైదు చేశారు. ఇలా అనవసరంగా ఈ తెగలో ఉద్రేకాన్ని రగిలింప జేశారు. ఇలా అప్పటికే చిందులు ద్రొక్కుతున్న ఈ తెగ పీర్ అలీని ఉరి తీయడంతో ఇక ఆగలేక పోయింది.

ఒకరోజు భారత సిపాయిల్ని కవాతులో పాగాలను తీసివేయమని ఆజ్ఞాపించాడు బ్రిటిష్ అధికారి. సిపాయిలంతా బహిరంగంగా ఎదురు తిరిగారు. సిపాయిలంతా ఏకమై "స్వతంత్ర భారత్‌కీ జై!" అన్నారు. బ్రిటిష్ సైనికుల్ని వెంబడించారు. వారిపై గుండ్లవర్షాన్ని కురిపించారు. ఒక్కొక్క గుండుకు ఒక్కొక్క బ్రిటిష్ అధికారి గురి అయ్యాడు. మిగిలిన అధికారులు అందరూ కొందరు నేల కొరగగా, కొందరు కాళ్ళూ, చేతులూ పోగొట్టుకున్నారు. ★

దేవతలు ప్రేమించేవారు, చిన్న వయస్సులోనే మరణిస్తారు.

—మినాండర్

* * *

ప్రచారమే వాణిజ్యానికి జీవగర్ర.

—కాల్విన్ కూలిడ్జ్

* * *

భూమి నుంచి దూరంగా పోయేకొలది మన భద్రత తరిగిపోతుంది.

—హెన్రీ ఫోర్డ్

---

మాత్రం చూస్తూ ఊరుకోలేదు. కాస్త చైతన్యాన్ని చిలకరించుకొనిఅయినా వెళ్ళాలి, మరి! అందుకే నేనూ పరుగెత్తాను ఉమేష్ వెనకే.

ఆ గళ్ళలుంగీ వాడు సీత జుట్టుని పట్టుకుని లాగుతున్నాడు.

పచ్చి బూతులు తిడుతున్నాడు. కొడుతున్నాడు కసిదీరా.

ఉమేష్ వెళ్ళి వాణ్ణి ఈడ్చి డొక్కలో తన్నాడు. ఆ తన్నుకి గింగరాలు తిరిగి కింద పడి లేచి 'ఎవడ్రా నువ్వు?' అన్నాడు వాడు.

'నువ్వెవడ్రా?' అన్నాడు ఉమేష్.

'దీని కాబోయే మొగుణ్ణిరా. అది పారిపోయి వచ్చింది. పట్టుకు పోదామని వచ్చాను. అడ్డులే' అన్నాడు వాడు పళ్ళు కొరికి.

'వోర్నాయ్. పిల్లేడు.'

'ఎందుకని? ఎవర్నయినా చెప్పమను?' వెకిలిగా నవ్వాడు వాడు.

'ఎవరో ఎందుకు? నేనే చెపుతాను' అన్నాడు ఉమేష్.

'ఏం చెపుతావు?'

'ఈమె నా చెల్లెలు. ఈమెని రక్షించు కోవలసిన బాధ్యత నాది. ఈమెకి పెళ్ళి చేయవలసిన బాధ్యత నాదే—నీ వంటి వాడితో మాత్రం కాదు. గుణవంతుడు, తగినవాడు కావాలి. బలవంతం పనికిరాదు. తెలిసిందా? వెంటనే ఇక్కణ్ణుంచి వెళ్ళిపో. లేదా చూసుకో నా దెబ్బ. . .' జనం గుమిగూడుతున్నారు, ఒకరొకరుగా. గళ్ళలుంగీ వాడు దివ్వున పారిపోయాడు వెనుదిరిగి.

ఆ జనం మధ్య నిర్వేదంతో జుట్టు ఊడిపోయి, బట్టలు చిరిగిపోయి, కనులు లోపలికి పోయి శోకదేవతకి ప్రతిబింబంలా పడి ఉన్న సీతని చూసి — ఈ పవిత్ర భారత దేశంలో తన శీలాన్ని రక్షించు కోవటం నిరాధారంగా ఇల్లు విడిచి వీథిన పడిన ఒక స్త్రీకి ఎంతటి కష్టసాధ్యమయిన పని అనిపిస్తుంది.

ఉమేష్ గ్రీకు వీరుడి వలె నిలబడి ఉన్నాడు.

అతని కనులలో మెరుపులు కదలాడుతున్నాయి.

రేపటి ఉదయానికి ప్రతినిధిలా అనిపించాడు ఉమేష్.

అంతలో క్రింద పడి ఉన్న సీతని లేవదీసి, అక్కున చేర్చుకుని గద్గద స్వరంతో 'చెల్లీ' అన్న మనిషిని కళ్ళు తెరిచి చూసింది సీత. చూసి ఆమె కనులు కాంతిపుంజా లయినాయి.

'అన్నయ్యా!'

'చెల్లీ!' అతని కంఠం వణికింది.

'నీ కోసం వెతికి వెతికి వేసారి పోయా నన్నయ్యా, అన్నయ్యా! నన్ను నీ దగ్గరే ఉంచుకోవూ?'

'అలాగేనమ్మా. దేవుడి దయ వలన మనం కలుసుకొన్నాం గదా. ఆ రక్షకుడి దయ వలన నువ్వు నాకు తిరిగి దక్కావు. లేకపోతే. . .' కృతజ్ఞతలు చెప్పి అతను ఆమెని నడిపించుకొని వెళ్ళాడు.

జనం చెల్లాచెద రయ్యారు.

నేను ఉమేష్ దగ్గరికి వెళ్ళాను. ఆప్యాయంగా అతని బుజాన చేతులు వేసి కళ్ళలోకి చూశాను. ఉమేష్ కనులలో కోటి నక్షత్రాల కాంతులు! ప్రస్తుతం మనకి కావలసింది అవే! ★